పిమ్మట శ్రీమతి లక్ష్మీనరసమాంబ గారు [illegible] ముందుముందియే స్త్రీల బాధ్యత ఎక్కువగలదు. స్త్రీలు పవిత్ర [illegible] కలిగియుండినచో పుత్రులు జన్మించెదరు. జన్మించిన పిమ్మటగూడ పురుషులపిల్లలను పోషించువారికి అవకాశము లే దు. అందువలన పిల్లలు తల్లిదే ఎక్కువ [illegible] వారికెప్పుడు వీరులచరిత్రలను చెప్పుచు [illegible] దేశసౌభాగ్యమునకు తోడ్పడవలయునని వ్యాఖ్య చ్చిరి. స్థాయిసంఘ [illegible] సభ్యురాండ్రెను. అధ్యక్షు రాలికి, [illegible] స్థాయిసంఘముపక్షమున కృత జ్ఞతాభివందనములర్పించెను. కృతజ్ఞతాభివందనముతో నాటి కార్యక్రమము ముగిసెను.

మున్నూరు కాపు సత్రం

ప్రతినిధి

౨౮-౪-౩౮ బుధవారమునాడు శ్రీయుత వకీలు [illegible] కటస్వామిగారికల్లి పదిదినములసందర్భమున సాతవాహనహిం దూస్కూలవారిలో మున్నూరుకులసోదరులు సమావేశిరి. శ్రీయుత మక్కరాజయ్యగారు గోల్కొండ మున్నూరుకాపుసో దరులకు నూయ్పటకు వకసత్రము కట్టించుటకు ౧౦౦౦ రూపా యలువొసగిరి. ఈపని నెరవేర్చుటకు గొల్యాల వెంకయ్యగా రామోదించిరి. మిగతరూపాయలు తక్కువబడినదానికి శ్రీయుత సుబ్బల్లి నారాయణస్వామిగారు ఒప్పుకొనిరి.

ఇదివరకు కాయతువాండ్లు అందరికొరకు కట్టించిరియు న్నారు. ఈకట్టబోయ్యేది ప్రత్యేకమున్నూరుకాపుసోదరులకు.

మోటారుప్రమాదము

[illegible] ౧౯౩౮ [illegible] అను శ్రీయుత [illegible] గారికిసంబంధించిన మోటారు లో [illegible] మోటారు [illegible] మోటారుతో [illegible] మోటారు [illegible] తెలియుచున్నది.

బలాత్కారపు సంభోగము

సికింద్రాబాదు సెషన్సుజడ్జియగు రావు బహాదరు కే. యం. వాగీశ్వర గారిసమ్ముఖమున ఒక వ్యాజ్యవిచారణము జరిగెను. వివరము క్రింద నుదహరింపనైనది. ౧౯ జనవరినాడు బొలారాం అనునతని కూతురగు, సివ్వాలన యెనిమిది సంవత్సరములపిల్లను ఎవరో బలాత్కారముగ చెఱిచెననియు, స్పృహలేనిదశలో పిల్లను చికిత్సాలయములో చేర్పనైనదనియు తెలియజేయబడినది. అపరాధి ౧౯ జనవరి ౧౯౩౫ రోజున పట్టుబడెను, అపరాధిని, మరికొందరిని శికింద్రాబాదు చికిత్సాలయమునకు పిల్లవద్ద పరీక్షించుటకుగాను తీసుకొనివెళ్ళి అందరిని వరుసగా నిల్పియుంచిరి. శివమ్మఅనుపిల్లను అపరాధిని చూపుటకు హెచ్చరించగా, ఆపిల్ల ఒకవ్యక్తిని గుర్తుపట్టి చూపెను.

స్త్రీపై పిల్లవానికి చురుకులు పెట్టిన నేరము

యాకత్‌పురాలోనుండు మెహదీబేగంసాహే ఒకపిల్లవానికి చురుకులుపెట్టినట్లు నగరరక్షకశాఖవారు అదాలత్ ఫౌజ్దారిబల్దాలో [illegible] చేసిరి. ఈ మొకద్దమా మెహదీబేగంగారిపై ౧౮౪ ౧౨౯౭ ఫసలీ యొక్క దఫా మాతాక్ లాల్ సాహెబ్ ఫౌజ్దారిబల్దా వారి సమక్షములో జరుగును. మెహదీబేగంగారికి తాత్కాలిక సెకండ్ చేయుటకుగాను అనుజ్ఞయచేసినారు.

శారదాశాక్టు ఉల్లంఘనము

(అతిమాని)

బ్రిటిషుఇండియాలోనివారు నిజాము రాష్ట్రములోని సరిహద్దుగ్రామములకువచ్చి శారదాశాక్టు యొక్క నియమములకు విరుద్ధముగా బాల్యవివాహములు చేయుచున్నారు, ఈ రాష్ట్రములో జరిగినను అది శిక్షార్హమే యనియిందు [illegible] దినపత్రిక ౨౭-౪-౩౫ లో „పరాస్పేట పెండ్లిండ్లు" అను శీర్షిక క్రింద వ్రాయబడినలేఖ ఈక్రింద ప్రకటింపబడుచున్నది.

ఇట్టివివాహములు విశేషముగా కృష్ణాజిల్లా వాస్తవ్యులు వచ్చి మధిరతాలూకా (వరంగలుజిల్లా) లో పరిహద్దుగ్రామము అందుచేయుచున్నట్లు తెలియుచున్నది. నిరసృష్టితరిమున నిజామురాష్ట్రములో „బాల్యవివాహనిషేధశాసనము" లేనందున ఇట్టి దురాచారములను పరికట్టుటకు బ్రిటిషుప్రాంతమువారు వచ్చుటవలన బ్రిటిషు ఇండియా శాసనోల్లంఘనము చేయ బీలగుచున్నది.

నిజాంరాష్ట్రములోని పంఘసంస్కరణలకువారు మనరాష్ట్రములో జరుగుచున్న వివాహములను గురించి ఈక్రింద లేఖలోవియ్యబడిన కార్యదర్శిగారి చిరునామాకు సంగతులు వ్రాసినచో వారు పూనిన సత్కార్యమునకు తోడ్పడినవారగుదురు.

పరాస్పేట పెండ్లిండ్లు

బందరు, ఏప్రిల్ ౨౨:—

బందరుకు [illegible] పరాస్పేటకూడ బ్రిటిషు డొమినియనులోచేరినది. [illegible] వారిచే పాలింపబడినదిక్లేదను మద్రాసు హైకోర్టు చే అంగీకరింపబడి పరాస్పేటకూడ బ్రిటిషుడొమినియను లోనిదేయని నిర్ణయింపబడినది. దీని నను సరించి పరాస్పేటలో వివాహము జరిగిన తేదీనుండి సంవత్సరములోపల బాల్యవివాహనిరోధక చట్టమునకు వ్యతిరేకముగ వివాహములు [illegible] అందరికిని బ్యాయాస్థానములో అభియోగ [illegible] పెట్టుటకవకాశము కలదు, హైకోర్టు తీర్పు [illegible] పరాస్పేటలో జరిగినవివాహములు [illegible] దాఖలు చేయబడినవి. ఇంక [illegible] కేసులు [illegible] దాఖలుచేయబడుచున్నది. గాన ఈ పెండ్లిండ్లకు సంబంధించిన వధూవరులయొక్కయు, వారితలిదండ్రులయొక్కయు పేర్లు, వయస్సు, చిరునామా, వివాహతేదీ మొదలగు [illegible] వధూవరులవయస్సు, వయస్సు ధృవపరచుటకు ఆధారములు, వివాహముచేయించిన పురోహితునియొక్కయు [illegible] హాజరైన పెద్దమనుష్యులయొక్కయు పేర్లు [illegible] మొదలగు పూర్తి ఫోటోలు మాకు

హైదరాబాదు బజారు దరలు

(కోడూరపు లక్ష్మీనరసయ్య ఉస్మాన్‌గంజి)

౨౯-౪-౧౯౩౫

సరుకు	రకము	పల్లాంకి	రు.అ.
గోధుమలు తెల్లాళ్ళ	మేలు	,,	13-0-0
	వరకు	,,	13-8-0
బియ్యము దొడ్డువి	మేలు	..	14-0-0
,, జానకీరాంలు క్రొత్తవి	మే	,,	16-0-0
	వరకు	,,	17-0-0
,, డిటో పాతవి	మేలు	,,	18-0-0
,, కృష్ణసాంబారులు	క్రొత్తవి	,,	16-12-0
,, రామసాగరాలు	క్రొత్తవి	,,	14-4-0
,, పిహోడీలు	మొదలు	,,	26-0-0
కందులు	పెద్దవి	,,	10-0-0
కందిపప్పు	పెద్దవి	,,	15-8-0
పచ్చపెసలు		,,	12-8-0
పెసరపప్పు		,,	15-0-0
నల్లపెసలు		,,	8-4-0
మినుములు		,,	8-10-0
మినప పప్పు		,,	14-0-0
ఉలవలు		,,	6-8-0
జొన్నలు		,,	9-12-0
శిరిసెనగలు		,,	12-8-0
సెనగలు		,,	10-10-0
సెనగపప్పు		,,	15-12-0
ఉప్పు		,,	12-0-0
తవుడు		,,	4-8-0
పత్తిగింజలు		,,	8-0-0
అలచందలు		,,	11-4-0
అనుములు		,,	7-4-0
బటానీలు	మేలు	,,	9-0-0
బెల్లము		,,	18-4-0
ఎఱ్ఱచక్కెర		..	19-0-0
తెల్లచక్కెర		,,	13-0-0
మద్రాసు చక్కెర	దొడ్డువి	,,	18-4-0
వేరుసెనగగింజలు	చిన్నవి	,,	17-0-0
పసుపు		,,	16-8-0
మిరపకాయలు	మొదలు	,,	35-0-0
	వరకు	,,	36-0-0
చింతపండు	మేలి	..	13-8-0
కొత్తది	వరకు	..	14-0-0
మెంతులు మంచివి	౧౮ సేరకు		3-0-0
అల్లం	౧౨ సేర్లకు మొదలు		1-8-0
నేతి సేరు	౧౨ ,,		4-8-0
నెయ్యి	౪౦ ,,		50-0-0
తెల్లగడ్డలు	౧౨ ,, మేలు		1-4-0
ఎఱ్ఱగడ్డలు	పల్లా ౧కి మేలు		3-12-0

సంఘసంస్కరణ సంఘసంస్కరణను కోరుచున్నాము. [illegible] సంఘసంస్కరణమతోను, పూర్తి చిరునామాతోను పంపు సంజాయిషీ మాత్రమంగీకరింపబడును.

మరియు నైజాము ప్రభుత్వప్రదేశములలో ఎచటనైనను బ్రిటిషుప్రజలు బాల్యవివాహములు జరిపినను నేరమే యగుచు కాపున ఇటీవలజరిగిన వివాహములకు నైజాము ప్రభుత్వము వారి దేశమునకు తీసుకొని కేసులు దాఖలు చేయబడియున్నది. కాన ఈప్రదేశములలోజరిగిన వివాహములకు కూడ పైవిధముగ సంజాయిషీ పంపగోరెదము.

నైజాము రాష్ట్రములోని బందరుతాలూకా పల్లపాడు గ్రామములో ౧౯-౪-౩౫ తేదీ ఉదయము ౧౧గంటలకు వివాహము బాల్యవివాహనిరోధక చట్టమునకు వ్యతిరేకముగ వివాహములు జరిగినవి. పదిరువివాహములకు మాకమిటీసభ్యులనేకులు హాజరైరి. యీవివాహములకు సంబంధించిన ఫోటోలు చేయుచున్నాము.

౨౮-౪-౩౫ తేదీ ఆంధ్రపత్రిక ౧౨వపేజీలో నడిగూడెం దిగువక్రింద కుదరవల్లి గ్రామములో ౧౦ మాసముల వయస్సుగలశిశువుకు వివాహము జరుపబడినట్లు ప్రకటింపబడినది.

యీ పైవివాహములకు సంబంధించిన పూర్తి ఫోటోలను కూడ యీదిగువ చిరునామాకు పంపగోరుచున్నాము.

తుమ్మల రంగనాయకులు

కారదర్శి, కృష్ణాజిల్లా శారదా ఆక్టు కమిటీ బందరు.

క్రొత్త చిత్తుచట్టము

రాయ్ విశ్వేశ్వర్‌నాథ్ గారు మన శాసనసభలో హిందువులలో విద్యార్థిధనముపై అవిభక్తకుటుంబములో తక్కిన వారసులకు హక్కు విషయమై ఒక చిత్తుచట్టమును శాసనసభలో ప్రవేశపెట్టుచున్నారట. ఇది దగ్గరదగ్గర బ్రిటిషుయిండియాలోని „హిందువుల విద్యార్జితశాసనము, ౧౯౩౦" యొక్క నకలునుబట్టియున్నది. ఆశాసనముయొక్క చిత్తు క్రిందివిధముగనున్నది:—

అవిభక్త హిందూకుటుంబములో నొకనికి, అతడుతన విద్యచేసంపాదించిన ఆస్తివిషయములోగల హక్కునుగూర్చి సందేహము తీర్చుటయు, ఆవిషయములో అంతటను ఒకేవిధమయిన నిబంధనప్రకారము జరుగుటయు అవసరము కాబట్టి యీక్రిందివిధముగ శాసింపబడుచున్నది.

౧ ౧. యీశాసనమును హిందూవిద్యార్జితశాసనము అని అనవచ్చును.

౨. ఇది మహాఘనతవహించిన నిజాంరాష్ట్రమున కంతటికిని వర్తించును.

౨ ఈశాసనములో యొక్కడిగాని, అక్కడిసందర్భమునకుగాని విషయమునకుగాని వ్యతిరిక్తమయినదేదియు లేనంతవరకు „సంపాదించువాడు"

(క) అనగా విద్యచేధనమార్జించుచు అవిభక్తహిందూకుటుంబమునకు చేరినవాడని అర్థము;

(ఖ) విద్యార్జితము" అనగా పాలకరక్షు విద్యచేతనే ఆర్జింపబడిన ఆస్తి ఆసులు, అయితే యీశాసనముయొక్క ప్రారంభమునకుముందే సంపాదించబడినదైననుసరే, ఆజీతులు విద్యయొక్క సాధారణఫలితమయిననుసరే, అసాధారణఫలితమయిననుసరే; మరియు

(గ) „విద్య" యనగా, ప్రాధమిక విద్యయైనను, సాంకేతికవిద్యయయినను, సైంటిఫిక్ విద్యయైనను, ప్రత్యేకమయినను, స్పెషల్ విద్యయైననుసరే, సాధారణ (జనరల్) విద్యయైననుసరే. సాధారణముగా యొకనికిగాని యొక్కవ్యాపారమునకుగాని, పరిశ్రమకుగాని, వృత్తికిగాని, ఉద్యోగమునకుగాని, పనికిగాని అవలంబించుటకు ఉద్దేశింపబడిన యెట్టి శిక్షణముగాని అర్థమగును.

౩ హిందూధర్మశాసనమునకు సంబంధించిన ఆచారముగాని, నిబంధనగాని, వ్యాఖ్యానముగాని యెట్లున్నను,

(క) సంపాదించువానివిద్య, పూర్తిగాగాని కొంతవరకుగాని, అతనికి అతనికుటుంబమునకు చెందిన వ్యక్తినిచేగాని లేక జీవించియుండగా, లేక అతనికుటుంబముయొక్క సమిష్టి ద్రవ్యసహాయముచేతగాని, లేక ఆకుటుంబములో యొకనియొక్క ద్రవ్యముచేతగాని యివ్వబడియున్నదను, లేక

(ఖ) అతడు విద్యనార్జించుచున్నప్పుడు, అతడుగాని అతనికుటుంబముగాని అతనికుటుంబముయొక్క ఆని భక్త ద్రవ్యసహాయముచేత, లేక ఆట్టికుటుంబములో యొకనియొక్కగాని ద్రవ్యసహాయముచేత పోషింపబడెను, లేక సహాయముచేయబడెను, అను

ఒక్కకారణముచేతమాత్రమే విద్యార్జితముగుఆస్తి సంపాదించువానికొక్కనికిమాత్రమే చెంది అవిభక్తకుటుంబమునకు చెందని ఆస్తి కాదని తలచబడరాదు.

౪ యీశాసనము

(క) యీశాసనప్రారంభమునకుముందు అన్యాక్రాంతముచేయబడిన యెట్టిఆస్తియొక్కగాని పరమునకు,

(ఖ) ఈశాసనముయొక్క ప్రారంభమునకుముందు చేయబడిన దేనియొక్కగాని ఫలమునకు, లేక చెల్లుటకు, చెల్లకుండుటకు,

(గ) యీశాసనము ప్రారంభమునకుముందు చేసికొన్న అవిభక్తకుటుంబాస్తి విభాగమునకుపరించిగాని, లేక అట్టిభాగమునకై చేసుకొన్న ఒడంబడిక ననుసరించిగాని యేర్పడిన యేహక్కునుగానిలేక బాధ్యతనుగాని, లేక

(ఘ) అట్టిహక్కువిషయముననుగాని, లేక బాధ్యతవిషయముననుగాని యేప్రతిక్రియకుగాని లేక చర్యకుగాని యేవిధమయిన బాధనుగాని కల్గించునట్లుతలచరాదు,

లేక అట్టిప్రారంభసమయమున కోర్టులో విచారణలో నున్న యేచర్యలోగాని యీశాసన ప్రారంభమునకుముందు చేయబడిన దేనినిగాని యేవిధమునగాని భంగపరచ చేయరాదు, మరేవిధమునగాని బాధింపరాదు, యిందుచెప్పబడినఆటువంటి యేప్రతిక్రియకౌని, చర్యగాని— యీశాసనము అమలోనికి వచ్చినపుడు యెట్లోఅట్లే, ఆముఖ జరుపబడవచ్చును, ప్రారంభించబడవచ్చును, లేక ప్రారంభించబడినది సాగించబడవచ్చును.

కన్యాగురుకులము బేగముపేట

(దక్షిణ హైదరాబాదు)

పంచమ వార్షికోత్సవము

శాలోత్త కేశాఖ శకే ౩,౪,౫ ఆగష్టు ౪,౫,౬ తేదీ గురు, శుక్ర, శని వారములలో ప్రతిరోజు సాయంకాలము ౬ గంటలనుండి ౯ గంటలవరకు సుల్తాను బజారు లోని కేవడీగా యొక్క వార్షికోత్సవము వైభవముగా జరుపబడును. అందరిని ఆహ్వానించుచున్నాము.

సంక్షేప కార్యక్రమము

ప్రతిదినము బ్రహ్మచారిణుల ఈశ్వర ప్రార్థనానంతరము శ్రీమాన్ పండిత దేవేంద్రనాథ శాస్త్రిగారు ఆచార్యత స్వాగతమును సికిందరాబాదు

,, పం. ప్రొఫెసరు బాలకృష్ణజీ ఎం. ఏ. పి. ఎచ్. డి. ప్రిన్సిపాల్ రాజారామకాలేజి కొల్హాపురము

,, డాక్టరు లేక్ బహదూర్ జీ మార్యసిద్ధాంత, రత్నసంగీత, రత్నకర్మ శిరోమణి, ఆర్యోపదేశక్

పండితులు, శ్రీమాన్ ప్రొఫెసరు రమేశచంద్ర వ్యాయామవిశారద మొదలగు మహా విద్వాంసుల ఉపదేశములు జరుగును.

వీనితో పాటు బ్రహ్మచారిణుల యొక్క సంస్కృత, హిందీ తెలుగు భాషలలో వ్యాఖ్యానములు జరుగును. సితారు, హార్మోనియముల సహాయముతో సంగీతము, భజన, శస్త్రవిద్య వ్యాయామము ఆసనముల యొక్క ప్రయోగములుగూడ ప్రదర్శింపబడును.

౧౫ తేదీ బుధవారము నాడు ఉదయము ౭ గంటలనుండి మధ్యాహ్నము వరకు బ్రహ్మచారిణుల యొక్క ఉపన్యాస ప్రదర్శింపబడును.

ఈ సంవత్సర విశేషము:—

శ్రీ ప్రొఫెసరు రమేశచంద్రజీ వ్యాయామవిశారదగారి దర్శకత్వమున మరియు మోటారు నాపుట మొదలగు అద్భుత ప్రయోగములు జరుగును.

సూచనలు:—

[౧] స్త్రీలకు కూర్చుండుటకు తగిన ఏర్పాటు చేయబడినది.

[౨] పెండాలులో బీడీలు, చుట్టలు, సిగరెట్లు మొదలగునవి కాల్చరాదు.

[౩] ఆవశ్యక సామానము కార్యక్రమములో మార్పులు జరుగును.

[౪] కార్యక్రమము యొక్క వివరము పెండాలువద్ద చూపెట్టబడును.

విశేషకా శారాదేవి
ముఖ్యాధిష్ఠాత్రి

ఉస్మానియా విద్యార్థుల చారిత్రక పర్యటనము

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు కొందరు నైజాము రాష్ట్రములోని పురాతన చారిత్రక స్థలముల గ్రహించుటకుగాను ఒక మాసమువరకు పర్యటనసలుపుదురు. క్రింది గ్రామములలో ఆయా తేదీలలో నిల్చి విశేషముల గ్రహింతురు. హైదరాబాదు, ౧౯వ సెప్టెంబరు ౨వ తేదీ వాండేములో ౪వ పర్భని ౬వ జాల్నా. ౧౦వ ఔరంగాబాదు, ౧౩వ బీదు, ౧౪వ ఉస్మానాబాదు, ౧౫వ లాతూర్, ౧౬వ బీదరు. ఇట్లు పర్యటనము చేయుచు తిరిగి రాగలరు.

నవాబు సాలార్ జంగు బహద్దరుగారు సిలోనుకి పోయినారు.

క్రొత్త రైల్వే లైనులు

క్రొత్తగా రైల్వే లైనులు బాంస్వాడా, బిచకుంద, దేగలూరు, బిలోలి, కొండల్ వాడీ, ధర్మాబాదు, అక్కడి నుండి ముధోల్, భైసా, అక్కడినుండి నిర్మల్, ఆసఫాబాదు వరకు క్రొత్త లైనులు వేయించగలరని తెలియుచున్నది.

నవాబు సాలారుజంగు బహద్దరుగారు వై.యం.సి.యం. ఏ.వారికి ౫౦౦ కల్దారరూప్యములు బహుమతిగా యిచ్చినారు.

అజంటా కెనటోజా కంపెనీవారిచే బొంబాయిలో విశ్వవిఖ్యాతిగాంచిన దినదినము రవి డేస్సిలో ప్రదర్శించుటకు అనుమతియివ్వలేదు. నిజాము రాష్ట్రములో గూడ దానిని నిషేధించినారు మరి వారు దానిని కూడా నిషేధించినారు.

ఉద్యోగ విషయములు

ప్రధానామాత్యులగు మహారాజా సర్ కృష్ణప్రసాదు బహద్దరుగారు సదర్ మహాసభ సర్కార్ ఆలీగారు ప్రాచీనముల సెలవులసందర్భమున కరీంనగర్ జిల్లా మొహతెమీంగారికి ఒక నెల సెలవు మంజూరీ దయచేసినారు.

మెదకుజిల్లా, ఖజానాదారీపదవిని ఉస్మానాబాదుజిల్లా ఖజానాదారగు మౌల్వీ మహమ్మదు అహమద్ సాహెబ్ స్వీకరించిరని తెలియుచున్నది.

దర్భంగ నాజరు ఫౌజ్దారి బల్దాజాలింగారగు మౌల్వీ మీర్ ముస్తఫా అలీ సాహెబ్ గారు ఖుర్దాద్ నెల ౧౨తేది ఆఖరువరకు సెలవు పుచ్చుకొనినారు. వీరి స్థానములో మౌల్వీ అబ్దుల్ మజీదు సాహెబ్ [మువ్వం అధికారి] పనిచేయుదురు.

మెదకుజిల్లా రక్షకశాఖ మొహతెమీంగారగు మిస్టర్ గఫూరు ఖాన్ సాహెబ్ గారిని అక్కడినుండి మార్పుచేసి వారి సెలవుమీద నానేన్ గారిని నియమించినారు.

ఇంపీరియల్ పోస్టాఫీసుదొంగలు పట్టుబడుట

ఇంపీరియల్ పోస్టాఫీసులో దొంగతనమువల్ల కొంత డబ్బుపోయిన విషయములో యిప్పటియిద్దరు దొంగలు పట్టుపడిరని. వీరిని నగర రక్షకశాఖవారు పట్టుకొని విచారించుచున్నారని తెలియుచున్నది.

---

౧౭ ఖుర్దాదు ౧౩౪౭ ఫసలీ హైదరాబాదు దక్కన్, పురానాపూల్ వద్ద నన్నిగాదుల నాయుడు ౧౨ ఖుర్దాదు ౧౩౪౫ తేది సాయంత్రము నాలుగు గంటల మధ్య కళాశాల ౧౧ సంవత్సరముల వయస్సుగల పిల్లను కత్తితో యొదపై కడుపులో పొడిచెను. వెంటనే ఆపిల్ల మరణించెను. తరువాత సైతరము పట్టుకొని గ్రహించి తానుకూడా కత్తితో కడుపులో పొడుచుకొనెను. అనంతరము రక్షకశాఖవారికి తెలిసి వానిని విచారింపగా „నా భార్య ఒకరికైన అనురాగము కలిగియుండెను. అది మావి సహించలేక పొడిచితిని" అని తాంతి కథచెప్పెను. రక్షకశాఖవారు పంచనామా చేసి శవమును పరీక్షార్థము ఆసుపత్రికి పంపిరి. వాని కడుపులో గాయము సమానపుటకుగాను చికిత్సాలయము చేర్చిరి. డాక్టరుగారు కడుపులో నూరుకుట్లు గాయమునకు వేసినారు.

రాకపోకలు

అర్థికశాఖా కార్యదర్శియగు నవాబు ఫఖర్ యార్జంగు బహద్దర్ విద్యాశాఖా కార్యదర్శులగు ఖాన్ ఫజల్ మహమ్మదు ఖాన్ సాహెబ్ [నాజం] గారు ౧౯ ఖుర్దాదు ఉదయం ఆలీగఢునుంచి తిరిగి హైదరాబాదుకు చేరిరి.

జిల్లా నాయబ్ నాజంలగు మౌల్వీ ముజఫ్ఫర్ హుసేన్ సాహెబ్ సూఫీగారు జాల్నాకు మూడ్రోజుల క్రింద శ్రీరామనవమి సందర్భమున హిందూముసల్మానుల తగాదాలను మాన్పుటకుగాను వెళ్ళియుండి తిరిగి హైదరాబాదుకు విచ్చేసినారు.

శ్రీరాజా రాయ్ రాయాన్ శ్రీరాజా ధన్ రాజ్ బహదర్ గారు వేసవికాలములో ఏలగిరి వెళ్ళినారు.

మెదకుజిల్లా మండలాధిపతియగు నవాబ్ జహీర్ యార్జంగ్ బహదర్ గారు బొంబాయి వెళ్ళియుండిరి. ౧౫ ఖుర్దాదు ౧౩౪౭ సాహెబ్ నాడు సంగారెడ్డి చేరినారు.

కర్నల్ సాకారెంట్ చీఫ్ ఆఫ్ ది స్టాఫ్ గారు నైజాం ప్రభుత్వ సరిహద్దుల వరంగల్ జిల్లాకు వెళ్ళియుండిరి. నేడు తిరిగి హైదరాబాదుకు వచ్చి తమ స్థలములో పని చేయుచున్నారు.

ప్రకటన

నిజామాబాద్ మ్యూచువల్ క్రెడిట్ బ్యాంక్, లిమిటెడ్ అండర్ లిక్విడేషన్

ఈ బ్యాంకుయొక్క మెంబర్లైనవారికి తెలియచేయుటయేమనగా, ఇప్పుడునేను రామలింగం కిష్టాగారి యింటిలో ౧౨ మహారేవర్ ౧౩౪౭ సా॥ నాడు సాయంత్రము ౬ఘంటలకు సభ ఏర్పాటుగా వించినాను. కనుక అందరుమెంబర్లు నిర్ణీతమగు తేదినాటికి నిజామాబాదుకువచ్చి పైగృహమందు తమ లెక్కలు, పుస్తకములతో సహా హాజరైయుండి లెక్కలపరిష్కారము చేసుకొనగలరు.

ఇట్లు, కేశవరావు లిక్విడేటర్,
నిజామాబాద్.

వాఙ్మయ గోష్ఠి

ప్రబుద్ధాంధ్ర సంపాదకుల ఉపన్యాసము

గతమంగళవారము (౨౩-౪-౩౫) నాటి సాయంత్రము శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో శ్రీయుత సి. ఎచ్. లూకుగారియాజమాన్యమున తెలుగు కథకులును, ప్రబుద్ధాంధ్రపత్రికాసంపాదకులును శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి „వాఙ్మయగోష్ఠి" జరిగెను, ఇది యువజనాంధ్ర సంఘము పక్షమున సమావేశపరుపబడెను.

ప్రప్రథమమున యువజనాంధ్రసంఘ తాత్కాలిక కార్యదర్శులగు శ్రీయుత బి. ఎస్. సెట్టిగారు నాటి ఉపన్యాసకులను, అధ్యక్షులను పరిచయము చేయుచు శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారి దర్శనము మనకందరకిని లభించుట యదృష్టమనియు, వీరు ప్రబుద్ధాంధ్రపత్రికా సంపాదకులుగానుండి ఆంధ్రదేశమునకు గావించుచున్న సేవ యపారమనియు, వీరిని ఆంధ్రదేశమంతయు నెరుగుననియు. వీరియాదర్శము ఆంధ్రదేశవాసులందు ఆంధ్రత్వము, ఆంధ్రభాషాభిమానము కలిగించుటయై యున్నదనియు తెలిపిరి. సమావేశాధ్యక్షులనుగురించి తెలుపుచు ఈసమావేశమున కాధ్యక్షత శ్రీయుత సి. ఎచ్. లూకుగారధ్యక్షత వహించుట కొప్పుకొనినారనియు, వీరు మెథడిస్టు బాయిస్ హైస్కూలు తెనుగు పండితులనియు, వీరి కాంధ్రభాష యభిమానము మెండనియు. పాఠశాలయందలి విద్యార్థులకు వీరు ఆంధ్రభాషా ప్రాముఖ్యతను గోచరింపజేసి వారికిం దభిరుచిగలిగించుటకు విశేషకృషి సల్పుచున్నారనియు. వక్తయొక్కయు, అధ్యక్షులయొక్కయు యాదర్శములు ఏకమై యుండుటచే నేటి సమావేశమునకు గొప్పప్రాముఖ్యతగలిగినదనియు తెలిపిరి. అధ్యక్షులను తమ పీఠము నలంకరించి కార్యక్రమము నడుపకోరిరి.

అధ్యక్షులగు శ్రీయుత సి. ఎచ్. లూకుగారు తమ ప్రారంభోపన్యాసమునందు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారాంధ్రులకు చిరపరిచయులేయనియు, వీరివిఖ్యాతకథలు ఆంధ్రులందరును చదివి యానందించినవారేయనియు. వీరు భాషాసేవను పరమావధిగానుంచుకొనినవారనియు, అనేక నవలలను, కథలను విమర్శనాగ్రంథములను వ్రాసి విఖ్యాతినిబడసిరనియు, వీరిచే ప్రకటింపబడు ప్రబుద్ధాంధ్రమాసపత్రిక దేశమున కొనర్చుచున్న సేవ నిరుపమానమనియు నుడివిరి. శాస్త్రిగారు ఆంధ్రజాతీయ వికాసత్వమునకు, ఆంధ్రజాతి సమ్మేళనకు పాటుబడువారని లూకుగారు ప్రశంసించిరి.

ఉపన్యాసకులగు శ్రీపాదసుబ్రహ్మణ్య శాస్త్రి గారు యిట్లుపన్యసించిరి:—

సోదరీమణులారా! సోదరులారా!

ఈవేళ నాజీవితంలో నొకక్రొత్త భాగ్యం లభించింది. ఉపన్యాసానికి నేను తయారుగారాలేదు. అయినా నేను మీయందరిముందు నాయభిప్రాయము తెలుపుభాగ్యం కలుగుట నాసుకృతం. నేటి యీసభకు శ్రీయుత లూకుగారధ్యక్షత వహించుట. మనఆంధ్రదేశంలో అధిక సంఖ్యాకులగు క్రైస్తవులున్నారు. కాని వారు మతవిషయమునందే ముఖ్యులైయున్నారు. భాషావిషయంలో వారెట్టిజోక్యం కల్పించుకోవడంలేదు. శ్రీయుతులు యీవిషయంలో కృషిసల్పుచుండుట ప్రశంసనీయము. హిందూస్థానసంస్థానాలలో గొప్పదగు హైదరాబాదుసంస్థానము దినదినాభివృద్ధిగాంచుచున్నది. మహోన్నత వహించిన శ్రీనిజాంప్రభువుగారు తమప్రజలకు అన్నివిధాల సౌకర్యాలుకలిగిస్తూ వారిఅభివృద్ధికోసం పాటుపడుతున్నారు.

నాఆదర్శం అన్ని ప్రాంతాలలోవున్న తెనుగుజాతిని ఏకత్వమునకు తెచ్చుటయై యున్నది. ఆంధ్రదేశం మూడుభాగాలుగావున్నది. ఇందురాయలసీమ ఆంధ్రులకును, మాకును, కొన్నివిషయాల్లో ఏవో కలిగి భేదాభిప్రాయాలుత్పత్తియైనవి. ఇకపైన తెలంగాణాంధ్రులను నైజాంవారును తాము త్రిలింగాంధ్రులలో వేరుగానున్నామని భావిస్తున్నారు. నేను మూడుప్రాంతాల ఆంధ్రులందరు ఒకటేయని చెప్పుచున్నాను. మనప్రభుత్వాలు వేరైనా రక్తంఒకటి. ఆంధ్రజాతంతా ఒకటి. ఆంధ్రులఆదర్శాలొకటి కనుక మీరు మేము అంతా ఒకటేయని మేము విశ్వసించుచున్నాము. నాజీవితమంతా యీగొప్పయాదర్శ సాఫల్యమునకే వినియోగించుచున్నాను. నేటివిషయము వాఙ్మయ[illegible] నేను మొదలుకవిత్వమును పద్యాలు ప్రారంభించితిని [illegible] ప్రాదుర్భవించినంతలో కీర్తిగలిగిన నేనిప్పుడొకపద్యం వ్రాయదలిస్తే రెండు మూడు నెలలు ప్రయత్నం గావించవలసివస్తుంది. రాజమహేంద్రవరవాసులగు శ్రీ కమిడిపాటి కామేశ్వరరావుగారు పద్యాలను సంగీతములో కాక వచనప్రకృతిలోనే చదవాలని సిద్ధాంతీకరించిరి. నేను వారిఅభిప్రాయముతో ఏకీభవించుచున్నాను. కావున నాచే కొంతకాలముక్రితము వ్రాయబడిన కొన్ని పద్యముల ఆపద్ధతిని చదివెదను. శ్రోతలు వీనిని శ్రద్ధతో విన ప్రార్థిస్తున్నాను.

(పిమ్మట వారు ౧౫నిమిషముల వరకు పద్యములను చదివిరి. శ్రోతలు వీని ప్రాముఖ్యతను గుర్తించిరి.)

నేనొకముఖ్యవిషయాన్నిగురించి యిక చెప్పుతాను, అది కథలవిషయమైంది. కథలయందు అస్పృశ్యసమస్యకేమి. నాకే భావానికిగూడ ప్రాముఖ్యతయివ్వాలి. ఇక్కడుచిన్నకథలకు దేశప్రజలకుఅభిమానం కలిగింది. ఇవిక్రొత్తవా లేక ప్రాతకాలం నుంచేవున్నవా అన్నయోచనచేయలేదు. చిన్నకథలపద్ధతి పూర్వులు వాడుకలోనుంచిరి. పెద్దకథలంటేనవలలు, నాటకములు, ప్రబంధములుచేరియున్నవి. ఇవిఅనేక కల్పనలతోకూడి పెద్దవిగవ్రాసినవి. వీనిని చదువుటకు చాలకాలముపట్టును. ఓకొక్కొక్కసారివిసుగెత్తును. ఇక చిన్నకథల్లో ప్రజలనాకర్షించే ఓఘట్టాన్ని తీసికొని భావసమన్వితంగా నుండేటట్టుచిన్న కథారూపకంగావ్రాసేవి వీనిని చదువుటకువిసుగెత్తదు. ఇంతేకాక స్వల్పకాలంలో చదువుటకు వీలుగానుండును, మనస్సుకు వినోదాన్ని కలుగజేస్తాయి. యీకథలు, కళను గోచరింపజేయాలన్న యీకథలు ముఖ్యంగా ప్రచారములోకిరావాలి, ఈచిన్నకథలకు ఇండాంచెరములందు విశేషప్రాముఖ్యతగలదు నేనుగూడ ఏపత్రికయందైన వ్రాస్తాను. నాఆదర్శము నిండియుండేటట్లు తెనుగుదేశంయొక్క వితంతువైనా కనబడచేయాలని నాముఖ్యోద్దేశం. వితంతువైన తన జీవితాన్ని పవిత్రంగా, బ్రహ్మచర్యాన్నిగడుపుకొనవలయు స్త్రీకి నేను గౌరవపూర్వకంగా నమస్కరిస్తాను. కాని ప్రపంచసుఖాలను చూడని గోళ్ళకులవితంతువుకు వివాహము గావాలనికోరేవాడిని. అట్టి ఆదర్శంలోనే నేనుకథలువ్రాస్తాను. దానికి సంబంధించిన కథయొకటి నేనువ్రాసింది మీకుచదివివినిపిస్తాను.

(సభికులనాకర్షించే కథయొకటిచదివిరి.)

ఈకథలో నేనువ్రాసినభాష రాజమహేంద్రవర ప్రాంతంలోని చదువుకొన్న పండితులుమాట్లాడేది. మనము వ్యావహారిక భాషకు ప్రాముఖ్యతనొసగాలి నేను శ్రీగిడుగు రామమూర్తి గారి శిష్యుడను. వారియాదర్శాన్ని నేనుఅనుకరించితిని వ్యావహారిక భాషంటే ప్రతిగృహములోను స్త్రీపురుషులు మాట్లాడుకొనేది ఈవ్యావహారిక భాషకే మనము ప్రాముఖ్యతనొసగి మనము భాషాభివృద్ధి గావించవలయును సమాసపద్ధభూయిష్టమైన భాషను వాడేచో సామాన్యజనానికది యర్థంగాకుండాపుండును. విద్యఅంటే జ్ఞానముసంపాదించుకొనుటయైయున్నది జనసామాన్యమునందు విద్యాప్రచారము గావలంటే ఈభాషనేయుపయోగించుకోవాలె. ఆ భాషలోవిమాధుర్యమును గ్రహించాలె. వ్యవహారిక భాషగ్రామ్యభాషకాదు. పదిమందిలోనుచ్చరింపరానిపదములుగలదాని గ్రామ్యభాషంటారు. వ్యవహారిక భాషఅట్లాకాదు గొప్పగొప్ప పండితులు మాట్లాడుకొనేది. ఈభాషనే ప్రాముఖ్యతలోకితెచ్చి భాషాభివృద్ధికై కృషిసల్పవలసినదిగా నిజాంరాష్ట్రాంధ్రులను, ఇచట పత్రికాధిపతులను ప్రార్థిస్తున్నాను

ఆంధ్రభాషను మనము వృద్ధిలోనికి తేవాలె. అప్పుడే మన యీఉద్దేశ్యం సఫలమవుతుంది భాషాప్రచారం పత్రికలద్వారాగలుగుతుంది ఒకప్పుడు నాతో కొందరు ఆంధ్రదేశంలో యిన్నిపత్రికలుంటే యేపత్రికనుసహాయం చేయాలంటారని అన్నారు. కాని మనపత్రికలెన్నివున్నవి ఇతరరాష్ట్రాలతో పోల్చిచూస్తే మనపత్రికలెందుకుకొరగావు సభ్యజాతియని చెప్పకోవాలని భాషాభివృద్ధి ముఖ్యంగా అయితీరాలి మనభాషయందు ప్రపంచవిజ్ఞానమిమిడియుండాలి మనభాషనుమనము పోషించుకొంటే ఇంకాయెవరుపోషిస్తారు. స్వదేశీయుద్యమమిప్పుడుప్రచారంలోనున్నది. దానిభావమును మనము గ్రహించాలి. దీనియుద్దేశ్యము స్వదేశమునందుచేయబడువస్తువులనేకొనుటయైయున్నది. ఆంధ్రదేశమునందొక సూదికూడ తప్ప వింకేవస్తువులును తయారగుటలేదు. అట్టిచో మనము మనపరిశ్రమల నభివృద్ధిపొందించుకొనవలయును.

నాయుపన్యాసము ఇంతటితో విరమిస్తూ నిజాం రాష్ట్రాంధ్రులు తమందరును భాషాభివృద్ధికి, కళాభివృద్ధికితోడ్పడెదరని ప్రార్థించుచున్నాను.

అధ్యక్షులు తమయుపసంహారోపన్యాసమునందు ప్రతిసభకధ్యక్షులుగానుండువారు ఉపన్యాసకుల యుపన్యాసము పైవిమర్శలగావించుటాచారమైనను తాము దానిని పరిపాటిగానుంచుకొనమనియు, ఉపన్యాసకులు అన్ని విషయములను గూర్చియు చక్కగాబోధించి నవిమ్మట తాము చెప్పగలిగినదేదియులేదనియు యుపన్యాసమును విరమింపజేసి అధ్యక్షుని విమర్శన యవసరమనియు తెలిపిరి నిజాం రాష్ట్రమునందును వ్యవహారభాషయందు కథలువ్రాయగలరనిరి.

వ్యవహారిక భాషావిషయమున ప్రాంతభేదములను పాటింపక ప్రబుద్ధాంధ్రవంటిపత్రికలను మనమందరము పోషించవలయుననికోరుచు సభ్యులకును, ఉపన్యాసకులకును, అధ్యక్షులకును కృతజ్ఞతావందనము లర్పించుటతో సభముగిసెను.

ఉపన్యాసకులవారు పునర్యోచనము సందర్భవశమున ఆంధ్రోద్యమమును గూర్చి మాట్లాడుచు యిట్లుచెప్పిరి:—

„ఇంకొక విషయమునుగూర్చి నేను తమయందుపన్యసిస్తా. అదే ఆంధ్రోద్యమ విషయమైంది. ఆంధ్రోద్యమమంటే ఆంధ్రులు సర్వతోముఖాభివృద్ధి గాంచుటయు, ఆంధ్రజాతిని తిరిగి పూర్వౌన్నత్యమునకు తేవడము, నశించిన పూర్వశక్తి, సామర్థ్యాలను సంపాదించుకోవడమూయై యున్నది. దీనికిరాజకీయాలతో ఎట్టిసంబంధములేదు. బ్రిటిషిండియాలో ౧౨ జిల్లాలఆంధ్రులు, నిజాంరాష్ట్రంలోని జిల్లాలఆంధ్రులు, మొత్తం ౨౦జిల్లాలందు ఆంధ్రులుగలరు. ఇప్పుడు తిరిగిఒకటయ్యేట్లావున్నాది తెలుసుకోవడం మనముఖ్య విషయం. ఆంధ్రులందు పరస్పరంగా అవమానపరచుకోవడం అలవాటువున్నాది. ఇతరజాతులననుకరించే గుణం హెచ్చుగాగలదు. 'నేనాంధ్రుణ్ని, నేనొకనాడు గొప్పప్రాంతానికి పరిపాలకుడిగా నుండినుంటిని' అనేభావము వీరియందు లేకలేదు. ఇట్టి భావశూన్యులను వారు వీరుగాక యుంటిరి

౧౩వ ఆంధ్రరాష్ట్రీయ ఆయుర్వేద యూనానీ వైద్య సమ్మేళనము తుని

తూర్పు గోదావరి

పైమహాసభ మహారాజశ్రీ భిషగ్రత్న ప్రాణాచార్య డాక్టరు అచంట లక్ష్మీపతి B. A, M.B, &, C, M, గారి అధ్యక్షతక్రింద తునిలో మేనెల ౧౨, ౧౩,౧౪ తేదీలలో జరుపబడును ఈసభతోపాటు ఔషధాది ప్రదర్శనముకూడ ఏర్పాటుచేయబడుచున్నది. కనుక ఆయుర్వేద వైద్యాభిమానులు, పాల్గొని పైసభ జయప్రదముగా జరిపింప ప్రార్థితులు.

ప్రతినిధిరుసుము రు ౩-౦-౦లు మాత్రమే భోజనాది సదుపాయములు ఉచితము.

ప్రదర్శనరుసుము ౩-౦-౦లు మాత్రమే. ప్రదర్శనవస్తువు ఉచితముగా తిరిగి పంపబడును కమిటీవారు ప్రతినిధులకు సదుపాయములకై తగుశ్రద్ధ తీసికొనుదురు.

వాడపల్లి కృష్ణంరాజు
ప్రధానకార్యదర్శి.

భారతసంస్థానాల దామాషా

సంవత్సరాదాయం

హైదరాబాదు 79657000_ మైసూరు 34646000_ బరోడా 24900000_ తిరువాన్కూరు 24330000_ గ్వాలియరు 21000000_ జోధ్‌పురం 15324000_ కొల్హాపురం 15929000_ ఇండూరు 13600000_ జయపూరు 13000000_ నవనగర్ 11259000_ భావనగర్ 10465000_ జునగడ్ 8364000_ కొచ్చిను 88,80,000 భూపాలు 62,10,000 ఉదయపూరు 5209000_ కోట 6088000_ గోండాలు 6000000_ కూచబిహారు 41,52,000 పాటియాలా 49,00,000 కపూర్తలా 37,0.,000 మయూరభంజి 273700_ రాజపిప్పల 3100000_ పోర్బందరు 2225000_ కాశీ 2009000_ మండీ 1589000_ సాంగ్లి 1869000_ పాలంపూరు 109000. [సత్యవాణి]

మహావసంతకుసుమాకరము

ఇయ్యది జగత్ప్రసిద్ధమైన ఔషధరాజమనుట నిర్వివాదాంశము. మధుమేహమను భయంకరవ్యాధి ముఖంబునజిక్కి ప్రపంచ సౌఖ్యములకు దూరులై పరితపించువారి పాలిటికిని తదితరమైన మేహముల పాలిటికిని శ్రీరామబాణము!!

మరియు, మూత్రవ్యాధులు, శ్వాస, కాసి, క్షయ, పలువిధములగు సెగరోగములు, పాండు, వివిధపైత్యములు, కూృరజ్వరములు, కాళ్ళుచేతులయందలి మంటలు, తిమ్మిరులు, మందత్వాది సమస్త వ్యాధులనుండి విముక్తి నొందించి, నూతనోత్సాహము, సంభోగశక్తి, వీర్యవృద్ధి అధికతేజస్సును, కలుగచేయుటయందును దీనికిదియేసాటి యనుటలోను నాశ్చర్యములేదు.

స్త్రీల గర్భాశయ వ్రణములు, రజోదోషములు, కుసుమవ్యాధులు, గర్భస్రావ పతన దోషములు, యివియవి యననేల? సమస్తసంతాన నిరోధకాంధకారము పటాపంచలొనరింప మార్తాండ సదృశము. కాచతుర్విధవంధ్యాదోషములహరించి దీర్ఘాయుబలసమృద్ధము తేజోవంతము, సమస్త సద్గుణవంతమయి, దేశ వంశ ప్రతిష్ఠలకు అలంకారమగు సత్సంతానము ప్రసాదించును.

తులం ౧కి ౩౦—౦—౦

పశాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు క్రయమునకు సిద్ధముగా నున్నవి. కోరువారికి కేట్లాగు ఉచితము.

శ్రీ సరస్వతి ఆయుర్వేద ఫార్మసి
ప్రొప్రయిటరు ఆయుర్వేదవిశారద
కొత్త వేంకటనారాయణ గుప్త
యం. బి. హెచ్. ఖమ్మంమెట్టు (నైజాం)

ఆంధ్రిబ్యాంకు లిమిటెడ్ హైదాబాదు (దక్కన్)

(స్థాపితము 1923)

హెడ్డాఫీసు :— మచిలీపట్నం
బ్రాంచీలు :— బెజవాడ, ఏలూరు, కాకినాడ.
సబ్ ఆఫీసులు :— రాజమండ్రి, సామర్లకోట.

బంగారునగలు సరకులగిర్విమీాద అగ్గువయిన వడ్డికి సొమ్ముయివ్వబడును; వ్యవహారము అతి రహస్యముగా వుంచబడును. తదితరములు బ్యాంకిలో విచారించవలెను.

పాలిసీలు హాలీనాణెములో నివ్వబడును

స్టార్ పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హాలీలో జారీచేయబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మికప్రమాద మరణము వలన రెండింతలలాభము, శాశ్వత అశక్తతలాభములు, సరశమైన సరెండరువిలువలు, గ్యారంటీ చేయబడిన బోనసులు యింకను మెన్నిదో లాభములు గలవు. వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఏ. జీ. అస్యూరెన్సు
కంపెనీలిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి:—హనుమకొండ (దక్కను)

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్
c/o గోలకొండ పత్రిక

—చదువుకొన్న ఏజంట్లు కావలెను.—

శ్రీలక్ష్మీ పండ్లపొడి

యీపండ్లపొడి పండ్లనుపరిశుభ్రము చేయుటయేగాక అన్ని బాధులుపోగొట్టును. నొప్పులు, వాపులు, చీముకారుట వగైరాలకు చాలామంచిది. అన్నిచోట్లను దొరుకును. ... కెంపుతరహాలువున్నవి. పొట్లం ౧కి. ఒకఅణా ఒక సారివాడినమీకే తెల్పును. పి. యల్. నారాయణ్ అండుకో. సోలుఏజంట్లు, అందు కమీషను ఏజంట్లు, త్రూప్రబజారు హైదాబాదు.

ఛగన్‌లాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము
మచ్లీకమాన్ హైదాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరు తైలములు అగరుబత్తీలు కుంకుమపూవు చాయిసబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును.



మావద్ద అమెరికాదంతములు శ్రేష్ఠమైనజర్మని హెకోనైట్ ప్లేటులో నూతనపద్ధతిగా తయారుచేయబడును. ఒకసారి కట్టించుకొనిన తమజీవితకాలములో తిరిగికట్టించుకొన అవసరములేదని గ్యారంటి యివ్వగలము.

పండ్లనొప్పులు, పుచ్చులు, నోటిదుర్గంధము, ఔషధములచేతను యింజక్షన్ లిచ్చి అద్భుతముగా నివారణచేయగలము. పేదసాదలకుతగు రీతిని చార్జిచేయబడును.

డాక్టర్. ఆర్. యస్. దుర్గయ్య, దంతవైద్యులు
దవాఖాన-విక్టర్ అండుకో,
సుల్తాన్‌బజారు హైదాబాదు-దక్కన్

శ్రీకృష్ణాభవన్ రెస్టారెంట్

రుచ్యమగు ఫలాహారములు, మంచిభోజనము. ప్రయాణీకులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు చౌకధరలలో లభించగలవు. స్వీట్లు పాపారమలుకూడ ఇచట అమ్మబడును.

కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్
అజీజ్‌బిల్డింగ్, "సెయింట్ జార్జెస్ గ్రామర్ స్కూల్" ఎదుట,
కింగ్‌కోటిరోడ్డు హైదాబాద్ (దక్కన్)

గోలకొండపత్రికా ప్రచురములు

ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చానమీానారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కొల్లు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రామిసరీనోట్లు ,,	2-0-0

నోటు:—హిందువులపండుగల పత్రికలు ఖర్చైపోయినవి.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Editor K. Balakrishna Reddy.